
LAKIREDDY BALIREDDY COLLEGE OF ENGINEERING


LAKIREDDY



సాక్షి 1/1/17

# పోటీలతోనే నైపుణ్యాభివృద్ధి

మైలవరం: విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు కళాశాలల్లో నిర్వహించే పోటీలు ఉపయోగపడతాయని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఐఇఇఇ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డాక్టర్ ఎం.ఉమావాణి తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఐఇఇఇ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డెసిఫర్స్ ఫెస్ట్ అనే కార్యక్రమంలో శనివారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ ఐఇఇఇ సభ్యత్వం తీసుకోవాలని, దీనివలన వివిధ కళాశాలల్లో జరుగుతున్న ప్రగతిని, వాటి వివరాలు తెలుసుకొనే అవకాశం కలుగుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఈవీ ప్రసాద్ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంశా పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు ఐఇఇఇ స్టూడెంట్ బ్రాంచ్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు, అధ్యాపకులు వై.దీపక్‌రెడ్డి, కుమారి శివపార్వతిలను కళాశాల అధ్యక్షులు జి. శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ప్రసాద్, కె. తిమ్మారెడ్డిలు అభినందించారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ ప్రసాద్, ఉమాదేవి

ఆంధ్రప్రభ 1/1/17

# ఐఇఇఇ సభ్యత్వం వలన ప్రగతిని తెలుసుకోవచ్చు



ప్రశంశాపత్రాలను అందజేస్తున్న డా. ఈవి ప్రసాద్, డా. ఉమావాణి

**మైలవరం, డిసెంబర్ 31 (కెఎన్ఎన్):** ఐఇఇఇ సభ్యత్వం తీసుకోవడం వలన ఇంజనీరింగ్ విభాగంలో ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని ఐ.ఇ.ఇ.ఇ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డా.ఎమ్.ఉమావాణి పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మూడురోజులపాటు నిర్వహించబడిన "డెసిఫర్స్ ఫెస్ట్" లో 430 విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇటువంటి పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ ఫెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ డా.ఇ.వి.ప్రసాద్ బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వై.దీపక్‌రెడ్డి, వి.శివపార్వతిలు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి 1/1/17

# ప్రతిభకు పోటీయే ప్రేరణ

మైలవరం, డిసెంబర్ 31: ప్రతిభకు పోటీయే ప్రేరణ అని ఈఈఈ విభాగాధిపతి ఉమావాణి అన్నారు. స్థానిక ఎల్బీఆర్సీఇ ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో డెసిఫర్ ఫెస్ట్ అనే కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఉమావాణి విద్యార్థులంతా ఐఈఈఈ సభ్యత్వం తీసుకోవాలన్నారు. దీని వల్ల సాంకేతిక రంగంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాలలో జరుగుతున్న ప్రగతిని, వాటి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. 430 మంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈవి ప్రసాద్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, విజేతలకు బహుమతులను అందించారు. అధ్యాపకులు దీపక్ రెడ్డి, కుమారి, శివపార్వతిలను కళాశాల ప్రెసిడెంట్ జి శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె తిమ్మారెడ్డి తదితరులు అభినందించారు.



ప్రశంసాపత్రాలు అందిస్తున్న దృశ్యం

ఈనాడు 1/1/17

# సభ్యత్వంతో ప్రగతిపై అవగాహన

**మైలవరం, న్యూస్‌టుడే:** ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచిలో సభ్యత్వం తీసుకోవటం ద్వారా సాంకేతిక రంగంలోని వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో చోటుచేసుకుంటున్న ప్రగతిపై అవగాహన పెంచుకునే అవకాశం కలుగుతుందని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగాధిపతి ఎం.ఉమావాణి పేర్కొన్నారు. కళాశాల ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచి ఆధ్వర్యంలో డెసిఫర్ ఫెస్ట్ నిర్వహించారు. అనంతరం పోటీల్లో పాల్గొని బహుమతులు పొందిన విద్యార్థులకు డైరెక్టర్ ఈవీ ప్రసాద్ ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాల ఈఐఈ, ఈసీఈ విభాగాల అధ్య